


తుంగతుర్తి సమర శంఖారావం సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, వేదికపై మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్‌గౌడ్, ఒంటెద్దు నర్సింహారెడ్డి, వై.వెంకటేశ్వర్లు

# సమర శంఖారావం గ్రాండ్ సక్సెస్

## తిరుమలగిరి గులాబీమయం



తుంగతుర్తి సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి మాటామంతి

తిరుమలగిరిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ తుంగతుర్తి సమర శంఖారావం సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం వినేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఊహించిన దానికంటే ఎక్కువగా జనం రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసింది. దీంతో తిరుమలగిరి పట్టణం గులాబీ వనంలా మారింది. సీఎం కేసీఆర్ ప్రసంగానికి జనం ఈలలు, చప్పట్లతో జేజేలు పలికారు. సీఎం ప్రసంగం పార్టీ శ్రేణులు, ప్రజల్లో మరింత ఉత్సాహం నింపింది. సభ విజయవంతం కావడంతో గులాబీ కార్యకర్తల్లో కొత్త జోష్ నెలకొంది.

*– తిరుమలగిరి, అక్టోబర్ 29*



సభా ప్రాంగణం నిండిపోవడంతో బయట కూర్చొని సీఎం ప్రసంగం వింటున్న జనం



సభలో ఉద్యమ నేత చెరుకు సుధాకర్‌ను ఆప్యాయంగా పలకరిస్తున్న సీఎం కేసీఆర్





బీఆర్ఎస్ సభకు తరలివస్తున్న జనం





సభకు భారీగా హాజరైన జనం

